క్లుప్తంగా

నాగపడిగ బహూకరణ

అడ్డాకుల: మండలంలోని బలీదుపల్లిలో అదే గ్రామానికి చెందిన కొమ్ముల కృష్ణయ్య కుమారుడు రాజేష్‌సాగర్ కుటుంబ సభ్యులు సోమవారం స్థానిక శివరామ అంజనేయ స్వామి దేవాలయంలో నాగపడిగను బహూకరించారు. దాత కుటుంబసభ్యులు శివాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. వారిని స్థానిక పూజారి తారకేష్ స్వామి సన్మానించారు. కోట్ల ప్రతాప్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీధర్‌యాదవ్, విష్ణుస్వామి, సహదేవ్ యాదవ్, స్వామి, అశోక్‌సాగర్ ఉన్నారు.

శివాలయంలో పడిపూజ



దేవరకద్ర: మండల కేంద్రంలోని శివాలయం ప్రాంగణంలో సోమవారం ఘనంగా పడిపూజ నిర్వహించారు. శివ మాలాధారణ వేసిన స్వాములు పెద్దఎత్తున పాల్గొన్నారు. వేదపండితుల ఆధ్వర్యంలో శివ పడిపూజను జరిపారు. ఈసందర్భంగా స్వాములు ఆటపాటలతో అలరించారు. శివనామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవాబుపేట: మండల కేంద్రం సమీపంలో నల్లరాళ్లగుట్టలో ఉన్న పురాతన తిరుమలనాథ స్వామి దేవాలయం నిర్మాణానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహచారి సోమవారం రూ.25వేలు విరాళం అందించారు. దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యుడు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శర్మ, అంజయ్య, నిరంజన్, రఘు తదితరులున్నారు.

అన్ని విధాలా వెన్నంటి ఉంటాం

- మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: విలీన గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం 15వ వార్డు పరిధిలోని చిన్నదర్పల్లి–కర్రెమ్మచెల్కతండాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమయ్యేందుకు స్థానికులకు అన్నివిధాలా వెన్నంటి ఉంటామన్నారు. కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ నాయక్, మేగ్యానాయక్, రవినాయక్, బోయ శివకుమార్, నాగరాజు, రూప్లనాయక్, గణేష్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

జెర్సీలు అందజేత

మహబూబ్‌నగర్ క్రీడలు: ఇటీవలే జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి పాలిటెక్నిక్ క్రీడల్లో కబడ్డీ పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచిన జేపీఎన్‌సీఈ కళాశాల కబడ్డీ జట్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా సోమవారం కబడ్డీ జట్టుకు కళాశాల చైర్మన్ కేఎస్.రవికుమార్ ట్రాక్‌సూట్‌లు, జెర్సీలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమూర్తి, డిప్లమా ప్రిన్సిపాల్ డాక్టర్ వి‌ఈ.చంద్రశేఖర్, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణతాత జాతర ప్రారంభం



గండేడ్: పగిడ్యాల్ కృష్ణతాత జాతరలో భాగంగా ఆదివారం సాయంత్రం పల్లకీసేవతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సోమవారం అఖండ భజన, నందికోల సేవ నిర్వహించారు. మండలంలోని సల్కర్‌పేట్, వెన్నాచేడ్, కొంరెడ్డిపల్లి, రంగారెడ్డిపల్లి, బల్సుర్‌గొండ, మన్సూర్‌పల్లి గ్రామాలతో పాటు మహమ్మదాబాద్, హన్వాడ, కోస్గి, దౌల్తాబాద్, దామరగిద్ద తదితర మండలాలకు చెందిన భక్తులు హాజరయ్యారు. మంగళవారం పాదకపూజ, సాధుపూజ, గంగాస్నానం, అన్నదానం నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రానుండటంతో కృష్ణతాత వారసులు అన్ని ఏర్పాట్లు చేశారు.

నేడు గట్టు తిమ్మప్పస్వామి రథోత్సవం

మక్తల్: మండలంలోని మాద్వార్ నల్లకొండల్లో వెలిసిన నామాల స్వామి శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి(గట్టు తిమ్మప్ప బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమవుతాయని మక్తల్ మాజీ మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు తెలిపారు. ఉదయం 11గంటలకు కల్యాణోత్సవం, సాయంత్రం 6గంటలకు స్వామివారి రథోత్సవం, 5న పాలఉట్లు, 6న గరుడవాహన సేవ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు సోలాపూర్, బొంబాయి, అంబర్‌నాథ్, హైదరాబాద్, గోవా, పూనా, బెంగళూర్, కర్ణాటక, వంటి పట్టణాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.



నవాబుపేట మండలం కారుకొండలో..



జేపీఎన్‌సీలో సరస్వతి దేవికి పూజలు చేస్తున్న చైర్మన్ రవికుమార్ తదితరులు

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి

- చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు
- కారుకొండలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు



మహబూబ్‌నగర్ ఏనుగొండ జ్ఞాన సరస్వతి ఆలయంలో పూజల్లో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి దంపతులు తదితరులు



మహబూబ్‌నగర్ బండ్లగేరి చౌరస్తాలో..

సాక్షి, నెట్‌వర్క్: వసంతి పంచమి వేడుకలను మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వసంతి పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే వారి చదువులో రాణిస్తారన్నది ప్రగాఢ విశ్వాసం. ఈమేరకు మంగళవారం పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. నవాబుపేట మండలంలోని కారుకొండ గ్రామ జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో 1989–90 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వవిద్యార్థులు సరస్వతిదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం ఏనుగొండ శ్రీరామ కాలనీలోని శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ధర్మకర్త ఆర్.వినీత, శ్రీరామకాలనీ అధ్యక్షులు సిద్ధూ, విష్ణు, వై.నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

■ మహబూబ్‌నగర్ మండలంలోని జేపీఎన్‌సీ కళాశాలలో చైర్మన్ రవికుమార్ సరస్వతి దేవికి పూలమాల వేసి, పూజలు నిర్వహించారు. అకాడమిక్ డైరెక్టర్ సుజీవన్, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

■ మహబూబ్‌నగర్ న్యూమోతీనగర్‌లోని శ్రీకాశీవిశ్వనాథ అన్నపూర్ణ సమేత ఆలయంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అర్చకులు వెంకటేశ్వరశర్మ, ఆలయ చైర్మన్ ఎస్.ప్రభాకర్, లక్ష్మి, అరుణ, జ్యోష్న, శైలజ, భాగ్యలక్ష్మి, జ్యోతి, హరిప్రియ, సాయిప్రియ పాల్గొన్నారు.

■ మహబూబ్‌నగర్ బండ్లగేరిచౌరస్తాలోని శ్రీఅక్షర ఉన్నత పాఠశాలలో సరస్వతీదేవికి మున్సిపల్ మాజీచైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ పూజలు చేశారు.

■ జడ్చర్లలో సరస్వతి శిశుమందిరం పాఠశాలలో సరస్వతి మాత యజ్ఞం నిర్వహించారు. విద్యార్థులు, చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు పద్మలీల, కార్యదర్శి నోముల కృష్ణయ్య, ముఖ్యఅతిథిగా కృష్ణానందస్వామి హాజరయ్యారు. విద్యానగర్ కాలనీలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలోనూ అమ్మవారిని సరస్వతి మాతగా అలంకరించి పూజలు చేశారు.

■ మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల చైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ రాఘవేందర్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈసందర్భంగా 56 జంటలు తమ పిల్లలకు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అక్షరాభ్యాసం చేయించారు. వేదపండితుడు శబరీశ్వర్, తిర్మల్‌రావు, జితేందర్‌రెడ్డి, నర్సింహారావు, విక్షపతి, గోపాల్‌రెడ్డి, ఈసా, తిర్మల్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

■ నవాబుపేట మండలంలోని సరస్వతీ శిశుమందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. శిశుమందిర్ నిర్వాహకులు చంద్రశేఖర్, ప్రేమ్ సుధాకర్, మాజీ జెడ్పీటీసీ ఇందిరాదేవి, రామకృష్ణ, శ్రీరాములు పాల్గొన్నారు.



మహమ్మదాబాద్ మండలం..



జడ్చర్లలోని సరస్వతీ శిశుమందిర్‌లో



మహబూబ్‌నగర్ న్యూమోతీనగర్‌లో..

ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తాం



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న గండేడ్ రైతులు

దేవరకద్ర: ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తామని ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రజావాణి నిర్వహించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు తీసుకున్నారు. కార్యక్రమంలో ఏఓ రాజేందర్ అగర్వాల్, ఎంఈఓ బలరాం, ఏపీఎం రామన్న, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బోనస్ రాలేదంటూ రైతులు ఫిర్యాదు..

గండేడ్: సన్న వడ్లకు బోనస్ రాలేదంటూ సోమవారం రైతులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో డిసెంబర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడికి 25లారీల ధాన్యాన్ని తీసుకువచ్చినట్లు రైతులు తెలిపారు. అందులో 10లారీలు దొడ్డు రకం వడ్లు, 15 లారీల సన్నవడ్లు మిల్లులకు పంపించారు. సుమారు 135 మంది రైతులకు బోనస్ రావాల్సి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులంతా కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు వచ్చామని, తమ సమస్యను అధికారులు పరిష్కరించి డబ్బులు అందేలా చూడాలని కోరారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

రాజాపూర్(బాలానగర్): సేవాలాల్‌సేన జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్‌పై మరోమారు హత్యాయత్నానికి కుట్రపన్నిన నిందితులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్‌నాయక్ అన్నారు. సోమవారం బాలానగర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మరోమారు శ్రీనివాస్‌నాయక్‌ను హత్యచేయించేందుకు బాలు, మహేందర్ కలిసి డ్రైవర్ కృష్ణను సంప్రదించారని ఆరోపించారు. ఈవిషయంపై జాతీయ ఎస్టీ కమిషన్ హుస్సేన్‌నాయక్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద్‌నాయక్, మండల మహిళ అధ్యక్షురాలు లక్ష్మి, సేవాలాల్ నాయకురాలు సబావట్ విజయ, మోహన్‌నాయక్, భాస్కర్, గోపాల్, నరేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళ్యాణ్‌నాయక్ తదితరులు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాదిగ జేఏసీ నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: మాదిగల రిజర్వేషన్ ఏబీసీడీ వర్గీకరణ ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ అన్నారు. మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి సూచన మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందని, మాదిగలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు బొర్ర సురేష్, నాయకులు మెట్ట యాదయ్య, దేవన్న, కృష్ణ, మొగులయ్య, అరుణ్‌కుమార్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

సాక్షి, నెట్‌వర్క్: నియోజకవర్గ వ్యాప్తంగా జడ్చర్ల మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా మండలాల్లో, గ్రామాల్లో ఆయన అభిమానులు కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జడ్చర్లలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి సిగ్నల్‌గడ్డ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడి ఓ ఫంక్షన్‌హాల్‌లో రక్తదానం శిబిరం నిర్వహించగా మొత్తం 1071మంది రక్తదానం చేసినట్లు రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ లయన్ నటరాజ్ తెలిపారు. ఈశిబిరానికి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వ్యక్తిగత కారణంగా హాజరు కాలేదు. ఆయన కుమారుడు స్వరణ్‌రెడ్డి కార్యక్రమానికి హాజరై రక్తదానం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజాపూర్‌లో కేక్ కట్‌చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు

పేదలకు ఇళ్లు మంజూరు చేయాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: పేదలకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే నంబర్ 523లో ప్లాట్లు కోల్పోయిన వారికి న్యాయం కోసం ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పేదలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రేపు దేశవ్యాప్త నిరసన

మహబూబ్‌నగర్ న్యూటౌన్: కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 5న దేశవ్యాప్తంగా నిర్వహించే నిరసనలకు ఆయా సంఘాలు తరలిరావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో కార్మిక, రైతు, వ్యవసాయ దారుల సంఘాల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను అన్ని సంఘాలు ఎత్తిచూపాలన్నారు. ఈనిరసనలో కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ, టీయూసీఐ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ నాయకులు సురేష్, సాంబశివుడు, రాజు, వెంకటేశ్, చంద్రకాంత్, పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం



భూత్పూర్: మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులను సోమవారం శాలువా, పూలమాలలతో మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహ్మద్ సాదిక్, మహ్మద్ అహ్మద్, మహ్మద్ యాసీన్, అఫ్సర్, ఖాదర్, మహ్మద్ సాబేర్, మహ్మద్ అసద్, అక్తర్, జహంగీర్‌తో పాటు పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

హన్వాడ: మండలంలోని ఇబ్రహీంబాద్‌కి చెందిన శివకుమార్‌రెడ్డి పొలానికెళ్లి ఇంటికి తిరిగిరాకపోవడంతో తల్లి ఫిర్యాదుచేయగా అదృశ్యం కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన శివకుమార్‌రెడ్డి గతనెల 31న పొలానికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లాడు. ఎంతకూ తిరిగి రాకపోవడంతో తెలిసినవాళ్ల, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. సోమవారం తల్లి పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళల అభ్యున్నతి కోసం కృషి



ఫిజియోథెరపి కళాశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు: దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ ఆంధ్ర మహిళా సభ పేరుతో మహిళల అభ్యున్నతికి కోసం ఆ సంస్థ పనిచేస్తోందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ ఫిజియోథరపి కళాశాల భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సభ సేవలు ఒక యజ్ఞం మాదిరిగా కొనసాగుతున్నాయని అన్నారు. ఏఎంఎస్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ ఐ.వై.ఆర్ క్రిష్ణారావు, డీడీఎంఎస్ అధ్యక్షురాలు ఉషా కండం, ఉపాధ్యక్షురాలు లక్ష్మీసుందరి, ప్రిన్సిపాల్ హిమబిందు, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

మహబూబ్‌నగర్ రూరల్: పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండ శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని ఆహ్వానిస్తూ దేవస్థానం పాలక మండలి చైర్మన్ అళహరి మధుసూదన్‌కుమార్, డైరెక్టర్లు ఆహ్వాన పత్రికను అందజేశారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను పాలక మండలి సభ్యులు కలిసి ఈనెల 7నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని వివరించారు. 12న బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన రథోత్సవం జరుగుతుందని తెలిపారు. అనంతరం మన్యంకొండ ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు, స్వామివారి శేషవస్త్రంతో ఘనంగా సన్మానించారు.

నేటి నుంచి చెన్నకేశవుడి జాతర

- 4న స్వామివారి కల్యాణం, రథోత్సవం



చెన్నకేశవస్వామి దేవాలయం

అడ్డాకుల: మండలంలోని రాచాల గ్రామంలో వెలిసిన శ్రీచెన్నకేశవస్వామి ఆలయం వద్ద మంగళవారం నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు మొదలు కానున్నాయి. ఐదు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో జాతర కొనసాగనుండగా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తిచేశారు. ఈనెల 4న స్వామివారి కల్యాణం, రథోత్సవం(తేరు), 5న స్వామి వారి ఉద్దాలోత్సవం, 6న ఆలయం వద్ద శకటోత్సవం, తీర్థావళి, సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు.

7న ఎద్దుల బండలాగుడు పోటీలు..

జాతరను పురస్కరించుకుని ఈనెల 7న ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహించనున్నారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాలుగో, ఐదో బహుమతులు రూ.60వేలు, రూ.50 వేలు, రూ.40వేలు, రూ.30వేలు, రూ.20వేలను అందించనున్నట్లు తెలిపారు.

5, 6న కబడ్డీ, వాలీబాల్..

జాతర మైదానంలో ఈనెల 5, 6న రెండు రోజుల పాటు ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి కలవారు 9704831682 కు ఫోన్‌చేసి పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు.

వైభవంగా శ్రీపంచముఖి దేవాలయ వార్షికోత్సవం



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం శ్రీనివాసకాలనీలోగల శ్రీపంచముఖి ఆంజనేయస్వామి దేవాలయం 21వ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం దీక్షాహోమం, శ్రీవిశాలక్షి సమేత విశ్వేశ్వరస్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్చన, రుద్రహోమం, నవగ్రహోమం, మహామంగళహారతి పూజలు చేశారు. సాయంత్రం శ్రీవిశాలక్షి సమేత విశ్వేశ్వర స్వామివారి కల్యాణం నిర్వహించనున్నారు. పూజల్లో దేవాలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో గ్రాండ్ చాంపియన్‌షిప్‌లు



గ్రాండ్ చాంపియన్‌షిప్‌లు సాధించిన విద్యార్థులతో కరాటే మాస్టర్ శివకుమార్

మహబూబ్‌నగర్ క్రీడలు: జడ్చర్లలో ఆదివారం జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో మహబూబ్‌నగర్ డైట్ కళాశాల మైదానంలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచి గ్రాండ్ చాంపియన్‌షిప్‌లు సాధించినట్లు జీకే మాస్టర్ షోటోకాన్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కటా పురుషుల విభాగంలో దామోదర్, బాలికల విభాగంలో మహిమాన్విత చాంపియన్‌షిప్‌లు సాధించారన్నారు. వెపన్ విభాగంలో పర్ష పవార్, కుమితే పవన్‌కుమార్ చాంపియన్లుగా నిలిచినట్లు తెలిపారు. చాంపియన్‌షిప్‌లను సాధించిన విద్యార్థులను జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ జి.క్రిష్ణయ్య, సీనియర్ మాస్టర్ రవికుమార్ అభినందించారు.

విద్యార్థులకు పతకాలు..

జాతీయస్థాయి కరాటే పోటీల్లో జీకే మాస్టర్ షోటోకాన్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు సీనియర్ కరాటే మాస్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈపోటీల్లో ఆయా విభాగాల్లో 20 మంది విద్యార్థులు బంగారు పతకాలు, 16 మంది రజత పతకాలు, 28 మంది కాంస్య పతకాలు దక్కించుకున్నారు.

పంచాయతీగా ఏవీఆర్ కాలనీ

భూత్పూర్: మండలంలోని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి(ఏవీఆర్) కాలనీని పంచాయతీగా ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ రహమాన్, ఎంపీఓ శ్రీదేవితో కలిసి ఎంపీడీఓ ప్రభాకర్ ఓటర్ల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఏవీఆర్ కాలనీలో 322 మంది జనాభా ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఏవీఆర్ కాలనీలో 315మంది ఓటర్లు, 6వార్డులుగా ఏర్పాటుచేశారు. మహిళా ఓటర్లు 146 మంది, పురుష ఓటర్లు 169 మంది ఉన్నారు.



ఎంపీడీఓ కార్యాలయంలోని నోటీస్ బోర్డుపై ఓటర్ల జాబితాను ఏర్పాటుచేస్తున్న అధికారులు

'లక్ష డప్పులు -వేల గొంతుకలు' వాల్‌పోస్టర్ విడుదల



భూత్పూర్ : ఈనెల 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు–వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. సోమవారం భూత్పూర్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాన్షీరాం, నాయకులు గడ్డం యాదయ్య, వెంకటయ్య, మండి వీరస్వామి, యాద య్య, రా ములు, వెంకట య్య, నర్సింహా తదితరులు ఉన్నారు.